క్లుప్తంగా

'బీఆర్ఎస్ పాలనలో కళాకారులకు పెద్దపీట'



జాన్సన్‌నాయక్‌ను సన్మానిస్తున్న కళాకారులు

జన్నారం: బీఆర్ఎస్ పాలనలో కళాకారులకు ప్రోత్సాహం అందించి పెద్దపీట వేసినట్లు ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బుక్యా జాన్సన్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని పీఆర్టీయూ భవనంలో ఆదివారం ఆదర్శ కళా సమితి 21వ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కళాకారుల పాత్ర మరిచిపోలేనిదన్నారు. జాన్సన్‌నాయక్‌ను కళాకారులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ సరోజన, జెడ్పీటీసీ చంద్రశేఖర్, కో ఆప్షన్ సభ్యులు ఉమ్మర్ అలీ ఖాన్, సర్పంచ్ భూమేష్, ఫోరం అధ్యక్షుడు గంగాధర్, కళాసమితి వ్యవస్థాపకుడు రాజలింగు, ట్రస్టు చైర్మన్ ప్రకాశ్‌నాయక్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, రాజారాంరెడ్డి, జనార్దన్, ఫజల్‌ఖాన్, సత్యం, కాలిరాం, కళాకారులు రాజ్‌నాయక్, బోస్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ కోసం కొనసాగుతున్న దీక్షలు

చెన్నూర్: ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడారు. పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లుపెట్టి చట్టబద్ధత కల్పించాలన్నారు. లేదంటే రానున్న ఎన్నికల్లో బుద్ధి చెబుతామని హెచ్చరించారు. దీక్షల్లో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ మంత్రి మల్లేశ్, నాయకులు మంద రవి, సత్యనారాయణ, రాసపాక మల్లేశ్, తిరుపతి, రాజబాపు, సతీశ్ పాల్గొన్నారు.

నేడు మట్టి విగ్రహాల పంపిణీ


మంచిర్యాలఅర్బన్: కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెడ్డికాలనీ, ఫ్లై ఓవర్ బ్రిడ్జి పద్మచరణ్ క్రిష్ణవేణి హైస్కూల్ వద్ద సోమవారం మట్టి విగ్రహాలు పంపిణీ చేయనున్నట్లు ఫౌండేషన్ నిర్వాహకుడు పద్మచరణ్ తెలిపారు. ఉదయం 7గంటలకు రెడ్డికాలనీ, 8గంటలకు ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద పంపిణీ ఉంటుందన్నారు.

బాధిత రైతుకు పరామర్శ



రైతును పరామర్శిస్తున్న బీజేపీ నాయకులు

నెన్నెల: మండలంలోని చిన్నతండాకు చెందిన దరావత్ బాలునాయక్‌కు చెందిన పత్తి చెట్లను ఫారెస్ట్ అధికారులు శనివారం ధ్వంసం చేశారు. అందులోని జీడీ మామిడి చెట్లను పీకి పడేశారు. విషయం తెలుసుకున్న బీజేపీ నాయకులు అక్కడికి చేరుకొని రైతును పరామర్శించారు. అటవీ అధికారులు గిరిజన రైతును బూతులు తిడుతూ జాతినుద్దేశించి మాట్లాడుతూ, చేతికొచ్చిన పత్తి పంటను ధ్వంసం చేయడం సరికాదన్నారు. అటవీ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతును పరామర్శించిన వారిలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బొమ్మెన హరీశ్‌గౌడ్, మండల అధ్యక్షుడు శైలేందర్‌సింగ్, నాయకులు శివలింగయ్య ఉన్నారు.



జైపూర్:ముదిగుంటలో...

ముస్తాబైన గణేశ్ మండపాలు

పాతమంచిర్యాల/జైపూర్/దండేపల్లి/జన్నారం: గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా వినాయకులు కొలువుదీరడానికి మండపాలు సిద్ధం చేశారు. అందంగా ఆలంకరించి ముస్తాబు చేశారు. ఆకట్టుకునేలా సెట్టింగులు వేస్తున్నారు.



దండేపల్లిలో...



బెల్లంపల్లి: నినాదాలు చేస్తున్న నాయకులు



నెన్నెల: జెండాకు సెల్యూట్ చేస్తున్న నాయకులు



రామకృష్ణాపూర్‌లో...



తాండూర్: మాట్లాడుతున్న శ్రీదేవి



శ్రీరాంపూర్‌లో...



వేమనపల్లిలో...

ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

సాక్షి నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామగ్రామాన జాతీయ జెండా ఎగురవేసి వందనం చేశారు. బెల్లంపల్లిలో ముస్లింల ఓట్ల కోసం ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఎంఐఎంకు గులాం గిరి చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొయ్యల ఏమాజీ విమర్శించారు. తెలంగాణ ఆత్మగౌరవం తాకట్టు పెట్టి ప్రజల జీవితాలతో సీఎం ఆటలాడుకుంటున్నారని బీజేపీ నాయకులు ధ్వజమెత్తారు. ఉద్యమ సమయంలో తెలంగాణవిమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని ప్రకటించి, అధికారంలోకి వచ్చాక కేసీఆర్ మాట తప్పారన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల సంస్మరణ సభను ఎంసీపీఐ (యూ) ఆధ్వర్యంలో నిర్వహించారు. బెల్లంపల్లిలో జిల్లా కార్యదర్శి సబ్బని కృష్ణ పాల్గొని అమరులైన పోరాట యోధుల చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. కార్యక్రమాల్లో జన్నారంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు హరినాయక్, కాసిపేటలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొయ్యల ఏమాజీ, తాండూర్‌లో బీజేపీ నాయకురాలు, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి, బీజేపీ, బీఎంఎస్, బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



జైపూర్: పవర్ ప్లాంటు వద్ద...



జన్నారం: వందనం చేస్తున్న నాయకులు



మందమర్రిరూరల్: జెండా ఆవిష్కరిస్తూ..



భీమారంలో...



దండేపల్లిలో...



హాజీపూర్‌లో...

క్యాతనపల్లి అభివృద్ధికి అద్భుత ప్రణాళికలు

- మున్సిపాలిటీ డెవలప్‌మెంట్‌కు సంబంధించి త్వరలో బ్లూప్రింట్
- ప్రభుత్వ విప్ బాల్కసుమన్
- రూ.22 కోట్ల ఫోర్‌లేన్‌రోడ్, సెంట్రల్ లైటింగ్ పనులకు భూమిపూజ
- పాల్గొన్న కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, డీసీపీ



శంకుస్థాపన చేస్తున్న విప్, సుమన్, కలెక్టర్

రామకృష్ణాపూర్: క్యాతనపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి అద్భుతమైన ప్రణాళికలు సిద్ధం చేశామని త్వరలోనే దీనికి సంబంధించిన బ్లూప్రింట్‌ను విడుదల చేస్తామని ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే బాల్కసుమన్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనివాసగార్డెన్స్ నుంచి గాంధారి మైసమ్మ ఆలయం వరకు రూ.22కోట్లతో 3కిలోమీటర్ల మేర నిర్మించనున్న నాలుగు వరసల రహదారి, సెంట్రల్ లైటింగ్ పనులకు కలెక్టర్ బదావత్ సంతోష్, అడిషనల్ కలెక్టర్ రాహుల్‌రాజ్, డీసీపీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్‌తో కలిసి ఆదివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రజలనుద్దేశించి మాట్లాడారు. గతంలో ఎన్నడూలేని విధంగా క్యాతనపల్లిలో ఇప్పటికే సుమారు రూ.160కోట్లతో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. మున్సిపాలిటీలోని 7, 8, 9, 10వార్డుల్లో 2వ విడత మిషన్ భగీరథలో భాగంగా ఇంటింటా మంచినీరు అందించేందుకు రూ.30కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. ఉత్తర తెలంగాణాలోనే ఎక్కడా లేని విధంగా గాంధారి వనంలో 250ఎకరాల్లో కేసీఆర్ అర్బన్‌పార్కు నిర్మిస్తున్నామని తెలిపారు. చెన్నూరులో అభివృద్ధి యజ్ఞం కొనసాగాలంటే కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేయాలని, ఇక్కడ మళ్లీ తనను ఆశీర్వాదించాలని కోరారు. ఈ ప్రాంతం నుంచి పోటీ చేస్తామన్న ప్రతిపక్షనాయకులకు చెన్నూరు నియోజకవర్గంపై కనీసం అవగాహన కూడా లేదని వారి మాటలు నమ్మి ప్రజలు మోసపోవొద్దన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రవీణ్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ జంగం కళ, కమిషనర్ వెంకటనారాయణ, టీబీజీకేఎస్ నేత మల్లయ్య, గాండ్ల సమ్మయ్య పాల్గొన్నారు.

ప్రజలమధ్యే ఉంటా.. ప్రజల కోసం పనిచేస్తా

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్

దండేపల్లి: ఐదేళ్లుగా మంచిర్యాల నియోజకవర్గ ప్రజల మధ్యే ఉంటూ, నిత్యం ప్రజల కోసం పనిచేస్తున్నానని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెర్రబెల్లి రఘునాథ్ అన్నారు. రఘునాథ్ వెర్రబెల్లి ట్రస్టు ద్వారా నియోజకవర్గ మహిళా ఓటర్ల కోసం బతుకమ్మ కానుకగా చేపట్టిన చీరల పంపిణీ కార్యక్రమాన్ని మండలంలోని రెబ్బనపల్లిలో ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు రజనీష్‌జైన్, రవీందర్, మండల అధ్యక్షుడు రాజయ్య, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



రెబ్బనపల్లిలో చీరలు అందజేస్తున్న రఘునాథ్

అంగన్‌వాడీలకు బీజేపీ మద్దతు

దండేపల్లి: అంగన్‌వాడీ టీచర్లకు రఘునాథ్ ఆదివారం మద్దతు తెలిపారు. సమస్యలు తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

■ బొగ్గుబాయి వార్తలు

సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న అక్బర్ అలీ

మందమర్రిరూరల్: సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. ఏరియాలోని ఏఐటీయూసీ కార్యాలయంలో ఆదివారం ఏరియా స్థాయి కాంట్రాక్ట్ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు అక్బర్‌అలీ మాట్లాడుతూ.. కాంట్రాక్ట్ కార్మికులకు 5వ తేదీ లోగా వేతనాలు చెల్లించాలని, సీఎంపీఎఫ్ కటింగ్ చేయాలని, తదితర డిమాండ్‌లను పరిష్కరించని ఎడల యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు మల్లయ్య, రాజేశం, దుర్గరాజ్, ప్రభాకర్, ఆంజనేయులు, కాంట్రాక్ట్ కార్మికులు ఉన్నారు.

ఆక్రమణకు గురైన క్వార్టర్లు స్వాధీనం చేసుకోవాలి

రామకృష్ణాపూర్: మందమర్రి ఏరియాలో ప్రజాప్రతినిధులు, పైరవీకారులు ఆక్రమించుకున్న కంపెనీ క్వార్టర్లను సింగరేణి యాజమాన్యం స్వాధీనం చేసుకోవాలని సీఐటీయూ బ్రాంచి అధ్యక్షుడు ఎస్.వెంకటస్వామి డిమాండ్ చేశారు. స్థానిక విలేకరులతో ఆదివారం మాట్లాడుతూ ఏరియాలో మంచిగా ఉన్న క్వార్టర్లన్నీ రాజకీయ నాయకుల లెటర్‌ప్యాడ్ సిఫారసులతో కేటాయింపులు జరిగాయన్నారు. సింగరేణి కార్మికులకు కేటాయించాల్సిన మంచి క్వార్టర్లు లీడర్లు, ప్రభుత్వ ఉద్యోగులకు కేటాయించారని వెంటనే వాటిని స్వాధీనం చేసుకుని కార్మికులకు కేటాయించాలన్నారు. సమావేశంలో నాయకులు అల్లి రాజేందర్, ఐలయ్య, వెంకటేష్, ప్రవీణ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



మందమర్రిరూరల్: పూజలు నిర్వహిస్తున్న నాయకులు



దండేపల్లి: జెండా ఎగురవేస్తున్న వెంకటేష్



భీమినిలో...

ఘనంగా విశ్వకర్మ జయంతి

మందమర్రిరూరల్/జన్నారం/దండేపల్లి/భీమారం/భీమిని/నెన్నెల/లక్సెట్టిపేట: విశ్వ సృష్టికర్త అయిన శ్రీ విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలను జిల్లా వ్యాప్తంగా విశ్వబ్రాహ్మణ సంఘం, విశ్వకర్మ ఐక్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జయశంకర్ విగ్రహాల వద్ద విశ్వకర్మ భగవానుడు, శ్రీ మద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వామి చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విశ్వకర్మ జెండాను ఆవిష్కరించారు. బైక్ ర్యాలీలు నిర్వహించారు.



భీమారంలో బైక్‌ర్యాలీ నిర్వహిస్తున్న విశ్వబ్రాహ్మణులు



జన్నారం: జెండా ఎగురవేస్తున్న నాయకులు



ఇటిక్యాలలో పూజలు చేస్తున్న విశ్వకర్మలు



విశ్వకర్మ జయంతిలో పాల్గొన్న విశ్వకర్మలు

పట్టాల పంపిణీ కేసీఆర్ ఘనతే..

- ఎమ్మెల్యే దివాకర్‌రావు

నస్పూర్: సింగరేణి స్థలాల్లో ఇళ్లు నిర్మించుకుని నివాసం ఉంటున్న సింగరేణి కార్మికులకు, కార్మికేతరులకు పట్టాలు ఇప్పించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని ఎమ్మెల్యే దివాకర్‌రావు తెలిపారు. నస్పూర్‌లోని సీసీసీ సింగరేణి ఆఫీసర్స్ క్లబ్‌లో ఆదివారం ఆయన 76జీఓకు సంబంధించి అర్హులైన 95మంది లబ్ధిదారులకు ఇళ్లకు పట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్‌పఠాన్, కౌన్సిలర్లు వంగ తిరుపతి, మడిగ మల్లయ్య, బెడిక లక్ష్మి, సంధ్యారాణి, కో ఆప్షన్ సభ్యుడు ఎండీ నాజర్ తదితరులు పాల్గొన్నారు.



పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

బీఆర్ఎస్‌లో చేరికలు

మంచిర్యాలరూరల్(హాజీపూర్): మండలంలోని ర్యాలీ, గఢ్‌పూర్ గ్రామాల నుంచి ఆదివారం కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లో చేరగా ఎమ్మెల్యే దివాకర్‌రావు కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మొగిళి శ్రీనివాస్, ర్యాలీ సర్పంచ్ రాజు, ఎంపీపీ కో ఆప్షన్ రఫీక్, ఆయా గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన ఎమ్మెల్యే చిన్నయ్య

బెల్లంపల్లి: జాతీయ సమైఖ్యత దినోత్సవాన్నీ పురస్కరించుకుని ఆదివారం బెల్లంపల్లి మున్సిపాలిటీలో ఇండియన్ స్వచ్ఛత లీగ్ 2.0కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పాత జీఎం కార్యాలయం క్రాస్‌రోడ్ నుంచి పోచమ్మ గడ్డ వరకు ర్యాలీ చేశారు. ర్యాలీలో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, మున్సిపల్ ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది భాగస్వామ్యమయ్యారు. అనంతరం పోచమ్మ గడ్డకు వెళ్లే మార్గంలో రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, కమిషనర్ కె.సమ్మయ్య, నాల్గో వార్డు కౌన్సెలర్ షేక్ ఆస్మా, సనాతన సాఫ్ట్‌వేర్ సంస్థ డైరెక్టర్ శ్రీసాయినాథరాజు, మున్సిపల్, సనాతన సాఫ్ట్‌వేర్ సంస్థ సిబ్బంది, విద్యార్థులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.



మొక్కనాటి నీరు పోస్తున్న ఎమ్మెల్యే చిన్నయ్య

మట్టి వినాయకుల పంపిణీ

బెల్లంపల్లి: మట్టి విగ్రహాలు పంపిణీ చేసి ప్రజలకు పర్యావరణంపై అవగాహన కల్పించడం అభినందనీయమని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. బెల్లంపల్లి కాంటా చౌరస్తాలో ఆదివారం జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో పుర ప్రజలకు ఉచితంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ బత్తుల సుదర్శన్, ఎంపీపీ శ్రీనివాస్, జనహిత సేవా సమితి నిర్వాహకులు విజయ్‌కుమార్, రమాదేవి, పంతంగి సంతోష్, వినయ్‌కుమార్, రాజన్న, తిరుమల్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

తాండూర్: మండల కేంద్రంలో అభినయ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో భక్తులకు ఉచితంగా మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించగా, ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ముఖ్య అతిథిగా హాజరై విగ్రహాలు పంపిణీ చేశారు.

సంక్షిప్త వార్తలు

ఓటరు నమోదు కేంద్రాల పరిశీలన

భీమారం: మండలంలోని 17 పోలింగ్ స్టేషన్లలో ఏర్పాటు చేసిన ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఆదివారం తహసీల్దార్ బత్తుల విశ్వంబర్ సందర్శించారు. సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు.

మంచిర్యాలటౌన్: నూతనంగా ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు 18సంవత్సరాలు నిండిన వారు అర్హులని, ఓటరు నమోదుకు మరో రెండు రోజులు ఈ నెల 19వ తేదీ వరకు మాత్రమే సమయం ఉందని, అర్హులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ భోజన్న తెలిపారు.

అభ్యాస పాఠశాల విద్యార్థుల ప్రతిభ

మంచిర్యాలఅర్బన్: సెమ్స్ ఒలింపియాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి ఒలంపియాడ్ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో స్థానిక అభ్యాస పాఠశాలకు చెందిన 35మంది విద్యార్థులు పదిలోపు ర్యాంకు సాధించారు. పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా 50వేల మంది విద్యార్థులు హాజరయ్యారు. హైదరాబాద్ హైటెక్-మాదాపూర్‌లో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ వాణీదేవి, ఫణిశర్మ చేతుల మీదుగా విద్యార్థులు నగదు ప్రోత్సాహక బహుమతి, జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందుకున్నారు.

ఘనంగా పెరియార్‌రామస్వామి జయంతి

బెల్లంపల్లిరూరల్: మండలంలోని లంబాడితండాలో ఆదివారం పెరియార్ ఆలోచన వేదిక ఆధ్వర్యంలో పెరియార్ రామస్వామి జయంతిని ఘనంగా నిర్వహించారు. రామస్వామి చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు.

వృద్ధులు, అనాథలకు వైద్య పరీక్షలు

మంచిర్యాలటౌన్: రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని శ్రీశ్రీనగర్‌లో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమం, అనాథాశ్రమంలోని వృద్ధులు, చిన్నారులకు ఆదివారం ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. నిర్మల పాలిక్లినిక్ ప్రొఫెసర్ శ్రీకాంత్ వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించి, వారికి పలు సలహాలు, సూచనలు చేసి, మందులు పంపిణీ చేశారు.

మల్టీపర్పస్ వర్కర్‌కు ఆర్థిక సాయం

జైపూర్: మండలంలోని ఇందారం గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ చిప్పకుర్తి పోశం ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్న క్రమంలో విద్యుత్ స్తంభంపై నుంచి పడి ప్రమాదానికి గురికాగా ఇందారం సర్పంచ్ గడ్డం మంజులప్రసాద్, పాలక వర్గం నుంచి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు.

విద్యార్థులకు అవగాహన

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ మండలం ముల్కల్లలోని ఎంజేపీ గురుకుల జూనియర్ కళాశాలలో ఆదివారం హాజీపూర్ ఎస్సై నరేశ్‌కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. చెడు వ్యసనాలకు పాల్పడొద్దని, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.

మట్టిగణపతుల పంపిణీ

పాతమంచిర్యాల: వినాయక చవితిని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం రాజకీయ విభాగం అధ్యక్షుడు కొత్తపల్లి రమేష్ ఇంటింటికీ తిరుగుతూ మట్టి గణపతులు ఉచితంగా పంపిణీ చేశారు.

బాధిత కుటుంబానికి భరోసా

నస్పూర్: పట్టణ పరిధిలోని కొత్తరోడ్డుకు చెందిన కంబాల శంకర్ ఇంటిలో ఇటీవల ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలి ఇల్లు దగ్ధం అయి నష్టపోయిన కుటుంబానికి పూస్కూర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం 50కిలోల బియ్యం అందించారు.

సభకు తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

జన్నారం/బెల్లంపల్లి/మందమర్రిరూరల్/జైపూర్/మంచిర్యాలటౌన్: హైదరాబాద్‌లోని తుక్కుగూడలో ఆదివారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయభేరి సభకు జిల్లా కేంద్రం, బెల్లంపల్లి, జన్నారం, మందమర్రి, జైపూర్ మండలాల నుంచి కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు, డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆధ్వర్యంలో మూడు నియోజకవర్గాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, జిల్లా కేంద్రంకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు, నాతరి స్వామి, టీపీసీసీ మెంబర్ నూకల రమేష్, చెన్నూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ రాజా రమేశ్ బాబు తదితరులు ఉన్నారు.



సభకు వెళ్తున్న జిల్లా కాంగ్రెస్ నేతలు

ఓటరుగా నమోదు చేసుకోవాలి

లక్సెట్టిపేట/దండేపల్లి/మంచిర్యాల రూరల్(హాజీపూర్): 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఈ నెల 19లోగా ఓటరుగా నమోదు చేసుకోవాలని మంచిర్యాల ఆర్డీవో రాములు సూచించారు. దండేపల్లి, లక్సెట్టిపేట, హాజీపూర్ మండలాల్లోని పలు గ్రామాల్లో పర్యటించారు. ఓటరుగా నమోదు చేసుకోని వారుంటే చేసుకోవాలని సూచించారు. హాజీపూర్ మండలం పెద్దంపేట గ్రామ పంచాయతీలోని కొలాంగూడ గిరిజన తాండాలో ఇంటింటా పర్యటించారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా గిరిజనులకు ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ చైతన్యం చేశారు.



ఓటర్ల వివరాలపై ఆరా తీస్తున్న ఆర్డీవో